ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 11.04.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
2. రాష్ట్రంలో అకాల వర్షం వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర మంత్రులు చెప్పారు.
3. నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు
4. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో రానున్న 24 గంటల్లో ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయనీ, ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------

**CM FUTURE CITY:** ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో

పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు. రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది.

**PN**

----------------------------

**CROP LOSS:** రాష్ట్రంలో అకాల వర్షం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక రాగానే వారిని ఆదుకుంటామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలో ఇటీవల అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 24 వేల ఎకరాల్లో పంట నష్టం

జరిగిందన్నారు. అందులో సిద్దిపేట జిల్లాలో ఎక్కువ నష్టం జరిగినట్టు తెలుస్తోందని చెప్పారు.

**PTC/SDDPT**

--------------------------

**TEXTILES:** నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల టెక్స్ పోర్ట్)యూనిట్ ను ఈరోజు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్నలకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.

**---------- బైట్ శ్రీధర్ బాబు ----------**

బీసి సంక్షేమం , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు.

**------- బైట్ పొన్నం ప్రభాకర్ -----------**

అనంతరం పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేశారు.

**PTC**

-------------------------

**CM PHULE:** మహిళల విద్యకు పేదలకు అణచివేతకు గురైన వారికి విద్యను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విశిష్ట సేవలు అందించిన సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే భారీ విగ్రహాన్ని హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ పై ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి స్థలాన్ని పరిశీలించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా హాజరయ్యారుయి. స్థల సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా విగ్రహ ఏర్పాటుకు డిజైనింగ్ చేయాలని సూచించారు.

**DESK**

-----------------------

**KTR LAND:** రంగారెడ్డి జిల్లాలోని కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములతో రాష్ట్ర ప్రభుత్వం 10 వేల కోట్ల రూపాయల కుంభకోణానికి ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఈ రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీకి చెందిన ఓ ఎంపీ సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇందుకోసం ఓ బ్రోకరేజ్ కంపెనీతో సంప్రదింపులు జరిపారని ఆరోపించారు. ఎఫ్ఆర్బీఎం నిబంధనలను పక్కనబెట్టి రుణాలు ఇస్తామని ఆ తర్వాత భూములు అమ్ముకోవచ్చని ఆ కంపెనీ తెలిపిందన్నారు. దీనికోసం అన్ని చట్టాలు, సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ నిబంధనలను తుంగలో తొక్కారని ఆరోపించారు. తను భారత్ రిజర్వ్ బ్యాంక్ తో ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సీరియస్ ఫ్రాడ్ దర్యాప్తు కార్యాలయం తోనూ సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తోను కేంద్ర నిఘా కమిషన్ సిబిఐతో కూడా తాను ఈ విషయం ప్రస్తావిస్తానని తారక రామారావు తెలియజేశారు.

**PTC/HYD**

------------------------

**COMMITTEE:** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కంచ గచ్చిబౌలి భూములను సందర్శించిన సుప్రీంకోర్టు సాధికార కమిటీ సభ్యుడైన వినయ్ లిమాయే ని పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి రఘురామరెడ్డి ఈరోజు కలుసుకున్నారు. కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నెంబర్ 25లో 2324

ఎకరాల ఐదు గుంటల భూమి పైన ప్రత్యేకంగా ఈ పర్యటనలో దృష్టి సారించారు రెవెన్యూ రికార్డుల ప్రకారం ఈ భూమిని కంచ అస్తబల్ పోరంబోక్ సర్కారీ అనే పేరిట నమోదు చేశారని ఇది ప్రభుత్వ భూమి అని సూచిస్తోందని పార్లమెంట్ సభ్యులు చెప్పారు.

**PN**

------------------------

**ASIFABAD:** పోషణ పక్వాడ లో భాగంగా ఈనెల 8 నుండి 22 తారీకు వరకు నిర్వహించ తలపెట్టిన పోషణ పక్షంపై జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించడంతోపాటు, పోషణ లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

--------- **బైట్** ----------

**PTC**

----------------------

**MANCHERIYAL:** బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు...జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు.

**సౌండ్ బైట్.... కలెక్టర్ కుమార్ దీపక్....**

**PTC**

--------------------------

**ADVISORY:** రేపు శ్రీ హనుమాన్ జయంతి ఊరేగింపులు ఉప్పల్ స్టేడియంలో సన్రైజర్స్ హైదరాబాద్ పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ఉన్న నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నారు నగరవ్యాప్తంగా హనుమాన్ జయంతి ప్రశాంతంగా జరిగేందుకు 17,000 మంది పోలీసు సిబ్బందిని మోహరించనున్నారు అన్ని మినీ యాత్రలు కూడా ప్రధాన యాత్రలో కలిసి గౌలిగూడ లోని శ్రీరామ మందిరం నుంచి 12 పాయింట్ రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణించి సికింద్రాబాద్ తాడ్బండ్ హనుమాన్ ఆలయానికి చేరుకుంటాయి ఈ ఊరేగింపుల నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

**PN**

--------------------

**WEATHER:** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నేడు, రేపు తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు పసుపు హెచ్చరిక జారీ చేసింది.

**PN**

--------------------

**PROTEST:** చిరకాలంగా పెండింగ్ ఉన్న తమ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మాజీ సర్పంచులు ఈరోజు జ్యోతిబాపూలే ప్రజా bhavan ఎదుట అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ బిల్లులు పరిష్కరించడం లేదని తమ ఫిర్యాదులను పట్టించుకోవడంలేదని మాజీ సర్పంచులు ఆరోపించారు.

**PTC/HYD**

---------------------

**KADIYAM SRIHARI:** ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈరోజు జిల్లాలోని చిల్పూర్ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**PTC**

--------------------------

**SLBC:** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలోని ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారి

ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు, సౌరంగం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.

**PTC/NK**

**-----------------------------**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 11th APRIL, 2025**
**SDP:HR (Released at 16:35) PAGE NO: 01**

**COMMITTEE:** Members of Paraliament Chamala Kiran Kumar Reddy and Raghuram Reddy met with Vinay Limaye, a member of the Supreme Court Empowered Committee, during his inspection visit to the Kancha Gachibowli land in Serilingampally Mandal, Rangareddy district today. The visit focused on the land in Survey No. 25 of Kancha Gachibowli village, which spans 2,324 acres and 5 guntas. According to revenue records, this land is registered as "Kancha Astabal Poramboke Sarkari", indicating that it is government land. The MPs stated that although the University of Hyderabad (UoH) acquired land in Survey No. 25 and adjoining survey numbers in 1975, no official alienation or transfer of ownership to UoH has taken place to date. They emphasised that the land continues to be recorded as government property. Contrary to some claims, the MPs also clarified that the land in question is not classified as forest land. Later they submitted a formal memorandum to Limaye. PN 13

**KTR-LAND:** Bharat Rashtra Samithi (BRS) working president and MLA K Taraka Rama Rao has alleged that with the plan to sell a 400-acre land parcel at Kancha Gachibowli, the State Government has unveiled a major financial fraud to enable key leaders of the government pocket about 10,000 crore rupees.

Addressing a press conference in Hyderabad today, Taraka Rama Rao along with the senior leaders said as part of its practice of "deception, distraction and destruction", the Congress government in the State had unveiled the 400 acres land parcel sale despite the fact of it being forest land. He alleged that with the help of a Bharatiya Janata Party (BJP) leader from the State, a brokerage agency was roped in by the State Government to mortgage the land to a Bank and raise 10,000 crore rupees in the form of bonds. In return, the agency was paid 169.84 crore rupees brokerage to enable the government to raise money beyond the borrowing limits under the Fiscal Responsibility and Budget Management (FRBM) Act. He said he would raise the matter with Reserve Bank of India (RBI) Governor, Serious Fraud Investigation Office (SFIO) of the Ministry of Corporate Affairs, Securities and Exchange Board of India (SEBI), CVC and Central Bureau of Investigation (CBI). PTC/HYD 16



**<u>WEATHER:</u>** Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Sangareddy, Medak, Kamareddy districts of Telangana during the next 24 hours. Meteorological Centre in its daily weather report said same situation is likely to prevail in Karimnagar, Peddapalli, Jayashankar Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon, Siddipet, Yadadri Bhuvangiri, Rangareddy, Hyderabad districts tomorrow. A gradual rise by 2 to 3 degrees Celsius in the State during next 3 days. Rain occurred at a few places over the State during the last 24 hours. The highest maximum temperature of 41.3 degrees celsius was recorded in Adilabad yesterday. PN 11

**CM-PHULE:** Chief Minister Revanth Reddy said that a huge statue of social reformer Mahatma Jyotirao Phule would be installed on the Necklace Road for his services to women's education and giving access to education to the poor and downtrodden sections. The Chief Minister inspected the site for the installation of the statue at the Necklace Road today and instructed the officials to conduct a survey at the site and submit a report with a complete plan. The officials were asked to prepare plans so that the statue would not create traffic issues and lead to other problems. He was accompanied by Deputy Chief Minister Mallu Bhatti Vikramarka, MP Anil Kumar Yadav, MLAs, GHMC mayor Vijayalakshmi among others. Earlier, the Chief Minister paid tributes to Mahatma Jyotirao Phule's statue at Amberpet on the occasion of social reformer's birth anniversary. DESK 12

**CROP LOSS:** State Ministers D. Sridhar Babu, Thummala Nageswara Rao and Ponnam Prabhakar today assured famers who suffered losses due to unseasonal rains that lashed several parts of the State in the last few days, that State government would support them on all fronts. Agriculture Minister Nageswara Rao, Industries Minister Sridhar Babu, and Backward Classes Welfare Minister Ponnam Prabhakar gave the assurance to farmers while inspecting crops damaged during recent hailstorm at Ibrahimnagar in Siddipet district. They interacted with farmers to assess the extent of losses incurred. They assured the farmers not to panic, affirming that the government stands firmly in support of them. PTC/SDDPT 10



**ADVISORY:** Hyderabad Police are making elaborate arrangements in view of the Sri Hanuman Jayanti processions and the Indian Premier League (IPL) 2025 match between Sunrisers Hyderabad and Punjab Kings at the Uppal stadium. Authorities plan to deploy over 17,000 police personnel across the city to ensure smooth conduct of the religious festivities. All mini yatras will converge with the main

yatra, traversing a 12.2-kilometre route from Sri Rama Mandir in Gowliguda to Tadbund Hanuman Temple in Secunderabad. Traffic restrictions will be in place for these procession. PN 8

**SLBC:** SLBC Tunnel Special Officer Shivshankar Loteti today said rescue operations to locate six of those trapped in the Srisailam Left Bank Canal (SLBC) tunnel are progressing rapidly with soil excavation and other key efforts underway. In the SLBC tunnel accident so far, the bodies of two victims have been recovered and handed over to their families. Authorities are making special efforts to expedite operations and rescue the remaining six workers. Special Officer Loteti held a high-level review meeting with senior officials of various rescue teams at the SLBC Tunnel at Dommalapenta in Nagarkurnool district. Speaking on the occasion, Loteti stated that a massive volume of soil is being removed from within the tunnel using a conveyor belt system. He noted that the rescue teams are relentlessly working inside the tunnel clearing steel debris, and managing spring water outflow. PTC/NK 12

**IPL CRICKET:** In the IPL T20 Cricket, Chennai Super Kings (CSK) will face Kolkata Knight Riders at the M. A. Chidambaram Stadium in Chennai this evening. The match is scheduled to begin at 7:30 PM. Meanwhile, CSK has announced that former skipper Mahendra Singh Dhoni will replace full-time captain Ruturaj Gaikwad for the remainder of the season. Gaikwad has been ruled out due to a hairline fracture in his elbow. Last night, Delhi Capitals defeated Royal Challengers Bengaluru (RCB) by 6 wickets at the M. Chinnaswamy Stadium in Bengaluru. NSD 8

**PADMA AWARDS:** The nominations for Padma Awards-2026, which will be announced on Republic Day 2026, are open till 31st July this year. Union Home Ministry said, the nominations and recommendations for Padma Awards will only be received online on the Rashtriya Puraskar Portal. NSD 4

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 11th APRIL, 2025**

**PROTEST:** Former Sarpanches from across the State staged a half-naked protest at Jyotirao Phule Praja Bhavan today demanding State Government to clear their long-pending bills. Despite repeated appeals, the Congress government was neither clearing the bills nor addressing our grievances, the former Sarpanches charged. The protest was staged under the aegis of Telangana Sarpanches Association Joint Action Committee. At Prajavani programme at the Praja Bhavan, the members of the Joint Action Committee reached the venue and submitted another representation to the government. A few Sarpanches had even died by suicide, the Joint Action Committee president S Yadaiah Goud complained. PTC/HYD 9

**HEADLINES**

1. State Ministers assure famers, who suffered losses due to unseasonal rains, that State government will support them on all fronts.
2. State Ministers inaugurate apparel park at Sircilla town in Rajann sircilla district
3. Bharat Rashtra Samithi (BRS) working president Taraka Rama Rao alleges the State Government has unveiled a major financial fraud a sale of land to enable key leaders of the government pocket about 10,000 crore rupees.
4. Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Suryapet, Sangareddy, Medak, Kamareddy districts of Telangana during the next 24 hours.

**ORDER**

CROP LOSS – TEXTILES – KTR LAND – CM PHULE -

**BREAK**

SLBC – COMMITTEE – ADVISORY – WEATHER –IPL CRICKET – PROTEST - PADMA AWARDS – OTHER ITEMS IF ANY…..